# 63

# దుష్టత్వపు అంతం

## (20:1-3, 7-10)

అపవాది గమ్యం ఎప్పుడో తీర్మానించబడింది. తీర్పు దినాన సింహాసనమునందు ఆసీనుడైయుండువాడు తన యెడమవైపునున్నవారిని చూచి, "శపింపబడినవారలార, నన్ను విడిచి, అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి" అని అంటారు (మత్తయి 25:41). పరలోకము ఎలా సిద్ధపరచబడిన స్థలమో (యోహాను 14:1–3), అలాగే నరకం కూడా సిద్ధపరచబడిన స్థలమైయుంది – అసలు అది అపవాదికి సిద్ధపరచబడిన స్థలం.

సాతాను కొరకు సిద్ధపరచబడిన స్థలంలో వానిని పడవేయుటను గూర్చినది ప్రకటన 20వ అధ్యాయం. వాని ముఖ్య సహాయకులు ఈ గ్రంథంలో ముందుగానే పడవేయ బడ్డారు,[1] కాని వారితో దుష్టత్వము తొలిగింపబడలేదు. దుష్టత్వము యొక్క మూలము నశింపజేయబడేవరకు దుష్టత్వంమీద సంపూర్ణమైన విజయం కలిగే అవకాశం లేదు. సాలెగూళ్లను నీవు రోజంతా మాడ్చివేయవచ్చు; కాని సాలెపురుగును చంపునంతవరకు, ఎక్కువ సాలెగూళ్లను పొందుతునే ఉంటావు.

ప్రకటన 20 మొదట్లో, అపవాది హద్దుల్లో ఉంచబడినట్టు మనం చూచాం; యిప్పుడైతే, తాను తొలిగింపబడుతున్నట్టు చూస్తాం. ఈ సంభవం యొక్క ప్రాముఖ్యతను వ్యక్తపరచడానికి మాటలు చాలవు. వార్తా పత్రిక అఫీసునొద్ద గోడమీద ప్రధానమైన విషయాలను రిపోర్టు చేసే హెడ్‌లైన్స్ వ్రాయబడియున్నాయి. ఒక హెడ్‌లైన్ పెద్ద అక్షరాలతో "సంయుక్త రాష్ట్రాలు యుద్ధాన్ని ప్రకటించాయి" అని అంది. మరొకటి "యుద్ధం ముగియనుంది" అని చెప్పింది. ఎంతో కాలం లేదు, "మనుష్యులు చంద్రుని మీద నడుస్తున్నారు" అని వచ్చింది. ఒకవేళ ప్రకటన 20 న్యూస్‌పేపర్‌లో ప్రకటించడమైతే, అయిదు అంగుళాల అక్షరాలతో **"సాతాను ఓడింపబడ్డాడు!"** అని వస్తుంది. ప్రతి దేవుని బిడ్డకు యిది ఎంతటి పులకరింపు కలిగించేదై ఉంటుందో!

ఈ పాఠం యింకా 20వ అధ్యాయంనుండే వస్తున్నందున, మిగిలిన కొన్ని చిక్కుగా నున్న సంగతులను మనం డీల్ చేయవలసియుంది. ఏదియెలాగున్నా, ఈ అధ్యాయం యొక్క ఉద్దేశాన్ని మనస్సులో ఉంచుకో, "సాతానా, యింక సెలవు – మరియు మంచి *నివారించబడిందని*" యిక్కడ మనం చెప్పవలసియుంది!

### వివరింప వల్లపడని "ఎందుకు?" (20:1-3, 7, 8)

1నుండి 3 వచనాలు అంతమవ్వడంతో మన పాఠంలోని ప్రధాన భాగం ఆరంభ మౌతుంది. ఆ వచనాలలో ఈ ప్రతిబింబం మనముందు ఉంచబడింది:

> మరియు పెద్ద సంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపుచెవిగల యొక దేవదూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను; అటు పిమ్మట వాడు కొంచెము కాలము విడిచిపెట్టబడవలెను (1–3 వచనాలు).

తరువాత, 7, 8 వచనాలలో "ఆ వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును." సాతాను చెరసాలను పగలగొట్టుకొని బయటికి రాలేదు, కాని ప్రభువే వానిని[2] విడుదల చేసిన సంగతి గమనించు. ఈ అసాధారణమైన ప్రతిపాదన దిగ్భ్రమ కలిగించే అనేక ప్రశ్నలను వరదవలె పోర్లించుకొంటూ వచ్చింది: మరియు *"ఎందుకు?"* అనేదానికంటె ఎక్కువైనది లేదని చెప్పాలి. దైవికమైన ఏదో యొక ఉద్దేశం నెరవేర్చబడవలసియున్నట్టుంది[3] – అయితే అదేమైయుంటుంది?

ఎక్కువ మంది వ్యాఖ్యానకర్తలు ప్రకటన గ్రంథంలోని కొద్ది స్థలాల్లో ఏకీభవిస్తారు, వాటిలో యిది ఒకటి. "ఎందుకు" అనే ప్రశ్నకు దాదాపుగా సార్వత్రికమైన జవాబు: "*మాకు తెలియదు*" అనేది. "ఈ క్లుప్తమైన విడుదల గ్రంథంలో కన్పించే మరో మర్మమైయున్న సంగతులలో యిది ఒకటి, యిది మర్మాలతో నిండియుంది" అని Donald Guthrie రాశాడు.[4] "[సాతాను] కొంచెము కాలము ఎందుకు విడిపింపబడవలెనో వ్యాఖ్యానకర్తలకు మర్మంగానే ఉండిపోయిందని"[5] Frank Pack గుర్తించాడు. విడిపింప బడిన కారణాన్ని కొందరు రచయితలు ఊహించారు; "మనం వేచియుండి చూడాలి" అని కొందరు అన్నారు; అనేకులు ఈ విధంగాను ఆ విధంగాను అంటూ, "మనకు నిశ్చయంగా తెలియదు" అన్నారు.[6]

ఊహలలో నీవు శ్రద్ధ కలిగి ఉన్నట్టయితే, మాదిరివి యిక్కడున్నాయి: దేవుడు యోబును పరీక్షించినట్టు దేవుడు మానవ జాతిని పరీక్షించ సాతానును విడిచిపెట్టి యుండవచ్చు (యోబు 1; 2) లేక సాతాను పేతురును పరీక్షించి చూచినట్టు (లూకా 22:31). ప్రభువు వచ్చునప్పుడు భూమిమీద విశ్వాసముంచుట కనుగొనునా అని ఉందే (లూకా 18:8) దాన్ని వివరించడానికే కాబోలు. ఇతర దైవికమైన గుణలక్షణములను సాతాను అనుకరించినందున,[7] ఇది రెండవ రాకడను చౌకబారుగా అనుకరించి యుండునేమో (మిథ్యను ప్రదర్శించడానికి దేవునిచే అనుమతింపబడి). వారు తమ భద్రతను వదలుకొనడానికి వీలులేదని క్రైస్తవులకు గుర్తుచేయడానికి ఈ "విడిపింపబడడం" రెఫరెన్సు కావచ్చు (1 పేతురు 5:8). దేవుని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు అంతర్గతమైన తన బలహీనతను బయటపెట్టడానికిగాను, తన అత్యంత హీనతను జరిగించడానికి దేవుడు సాతానును విడిచిపెట్టియుండవవచ్చు. ఈ సలహాలలో కొన్ని సమంజసమున్నట్టు కన్పించవు, కొన్ని అయితే కొంతమేరకు ఆలోచించవచ్చుననేమో కాని; యివన్నియు ఊహలు అనే రకంలోనికి చేరుకుంటాయి.

రెండవ రాకడకు కొంచెం ముందు అపవాది విడిపించబడతాడనే తలంపును ఆధారం చేసికొని ఈ ఊహలన్నీ చేయబడ్డాయి. ఈ కష్టములో ఒక భాగము ఈ లేఖన భాగంలోని సమయాన్ని తప్పు విధానంలోనుండి చూస్తున్నందువలన కలుగవచ్చు?

## సంబంధం లేని "ఎప్పుడు?" (20:3, 7)

ఒక సమస్య (ప్రధాన సమస్య కావచ్చు) విడిపింపబడడంతో మనకున్న ఒక సమస్య ఏమంటే దర్శనంలో "కొంచెము కాలము" (3 వ.) "వెయ్యి సంవత్సరాలు" అనే దాని తరువాత వస్తుంది: హతసాక్షులైన పరిశుద్ధులు ఏలుబడి చేస్తూ ఉండగా, అదే సమయంలో, సాతాను వెయ్యి సంవత్సరాలు బంధింపబడ్డాడు. సమస్తము మేలుకరంగా జరుగుతున్నట్టు కనబడినప్పుడు, అపవాది తటాలున స్వతంత్రుడై తన మామూలు చెడుతనం జరిగించ వచ్చాడు. విడిపించిన సమయం మనలను తికమక చేస్తుంది.

ఈ లేఖన భాగం యొక్క సమయానికి సంబంధించిన దృష్టిని మనం ఒకవేళ సర్దుబాటు చేసికోవలసి వస్తుందేమో. సింబాలిక్ భాషను ఉపయోగిస్తున్న దర్శనాన్ని మనం చూస్తున్న సంగతి మరిచిపోకూడదు. ఆలాటి సెట్టింగ్‌లో, దీర్ఘకాలం వెంట వచ్చిన కొంచెము కాలాన్ని మనం అక్షరార్థంగా ఆలోచించవలెనా? "వెయ్యి సంవత్సరాలు" అనేది భావానికి సంబంధించిందేగాని కాల వ్యవధికి సంబంధించింది కాదని మనం నొక్కి చెప్పిన సంగతి మనస్సులో ఉంచుకో. ఇది విషయమైయుండగా, "కొంచెము కాలము" అనేది ప్రత్యేకమైన కాల వ్యవధిగా మనం ఆలోచించకూడదు కాబోలు. ("కొంచెము కాలము" మీద ఆలోచనలను చూడు.) దీనికి బదులు ఈ రూపచిత్రము ఒక భావాన్ని తెలుపనుద్దేశించబడినదైయుండవచ్చు. ఏ భావన? ఇక్కడ కొన్ని అవకాశాలున్నాయి:

గత పాఠంలో సూచించినట్టుగా,[8] "కొంచెము కాలము" అనేది "వెయ్యి సంవత్సరాలకు" తారతమ్యం కొరకు ఉద్దేశించబడియుండవచ్చు: సాతాను "బంధింపబడిన దానితో" పోల్చుకుంటే సాతాను "విడిపింపబడడమనేది" తక్కువగాను, ప్రాముఖ్యత లేనిదిగాను ఉంది. సాతాను ఎల్లప్పుడు, దైవికమైన ఆదేశంచే పరిమితి చేయబడియుంటాడు; తాను జరిగించే ప్రతిదీ దేవుని అదుపు క్రింద ఉంటుంది.

"కొంచెము కాలము" అంటే ప్రాథమికంగా 12:12లో ఉపయోగించినట్టుగానే యిక్కడ కూడ వాడబడియుండవచ్చు: "... అపవాది తనకు సమయం కొంచెమే అని తెలిసికొని బహు క్రోధముగలవాడై మీ యొద్దకు దిగివచ్చియున్నాడు. ..."[9] సాతాను దినాలు లెక్కించబడ్డాయని దీని అర్థం – ఆ సంగతి వానికి తెలుసు. 12వ అధ్యాయంలో సాతాను ఓడింపబడిన శత్రువుగా చిత్రింపబడ్డాడు; బంధింపబడిన శత్రువుగా 20వ అధ్యాయం వానిని చిత్రిస్తుంది. రెండు సందర్భాలలోను, తనకు మిగిలియున్న "కొద్ది కాలంలో" ఎంతగా పాడుచేయనుద్దేశించాడో అపవాది అంతగా పాడుచేయజూస్తాడు.

"కొంచెము కాలము" అనేది పరిస్థితులనుబట్టి[10] అపవాదియొక్క హద్దులు తాత్కాలికంగా ఎత్తివేయబడే సందర్భాలు ఏర్పడతాయని సూచింపవచ్చు. సాతాను

సిలువవలనను సువార్తవలనను బంధింపబడ్డాడని ముందుగా మనం నొక్కి చెప్పాం సువార్త వెళ్లని స్థలాలు సమయాల సంగతి ఏమి? సిలువను గూర్చిన సందేశం వినే అవకాశం లేని ప్రజల సంగతి ఏమిటి? విషాదకరంగా, ఆలాటి పరిస్థితులు లోకంలో ఉండేయి, ఉన్నాయి, ఉంటాయి – అది సందర్భమైనప్పుడు, ప్రజల హృదయాల్లోను, జీవితాల్లోను సాతాను తన స్వాధీనం లేక వశమనే రెక్కలు విప్పుతాడు.

"కొంచెము కాలము" అనేది ఏ భావనను తెలపడానికి ఉద్దేశించబడిందో దానికి సంబంధించిన నీ ఆలోచనను వెలిగించడానికి ఈ తలంపులు సరిపోవచ్చు.

"ఎప్పుడు" అనే అంశాన్ని మనం విడిచిపోకముందు, ఒక్క చివరి అవకాశాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను. 5వ వచనం 7వ వచనం రెండును "వెయ్యి సంవత్సరాలు" "సంపూర్తియైనట్టు"[11] సూచిస్తాయి గమనించు. 5వ వచనానికి సంబందించి, " 'వెయ్యేండ్లు' 'సంపూర్తి' అవ్వడాన్ని గూర్చి నేనేమంటున్నానంటే, అది ఈ యుగపు అందాన్ని సూచించాలి – క్రీస్తు వచ్చినప్పుడు, మృతులు లేపబడతారు ప్రతి ఒక్కరు తీర్పుపొందుతారు." 5వ వచనంలో ఈ ప్రయోగం యొక్క అర్థం అదే అయ్యుంటే 7వ వచనానికి కూడా అదే అర్థమైయుండాలి. అది ఆలాగైయుంటే, "కొంచెము కాలము" అనేది క్రీస్తు రాకడకు కొంచెం ముందటి కాల వ్యవధి కాదు, కాని ఆయన రాకడ యొక్క కనురెప్పపాటు కాలమది. వేరు మాటల్లో చెప్పాలంటే, తాను లయపరచబడునట్లు అపవాది విడిపించ బడతాడు. "అపవాది తీర్పు దినంగా" దాన్ని ఆలోచించవచ్చు.

ఈ వ్యాఖ్యానానికి ఆక్షేపణ ఏమంటే, దర్శనములో, అపవాది జనములను మోసగించి భూదిగంతములనుండి సేనను సమకూర్చుకొనడానికి సమయం గడుస్తున్నట్టు కన్పిస్తుంది. ఏదియెలాగున్నా, యిది సింబాలిజం. దీన్ని అక్షరార్థంగా తీసికోకూడదని గుర్తించుకోవాలి. మనం ఎరిగినట్టుగా, కాలము ప్రమేయం లేకుండానే ఉండియుండవచ్చు. "వెయ్యి సంవత్సరాలు" అపవాదిని మార్చలేదు అనేది సింబాలిజంయొక్క ఉద్దేశమైయుండవచ్చు (వాడు మోసగాడుగాను, దేవుని శత్రువుగానే మిగిలిపోయాడు) అందునుబట్టి వాడు అగ్నిగుండములో పడవేయబడ పాత్రుడైయున్నాడు.

సరిపోయినంతగా నీవు తికమక చేయబడ్డావా? "ఎప్పుడు?" అనే ప్రశ్నకు సంబంధించి నేను మూడు ప్రతిపాదనలను చేస్తాను: (1) "కొంచెముకాలమునకు" సంబంధించి నేను ప్రతిపాదించిన పలు రకాలైన అవకాశాలను గ్రహించి గుర్తుపెట్టు కోవలసిన అవసరత లేదు. (2) వివిధములైన అవకాశాలను పేర్కొనడంలో గల ఒక ఉద్దేశం, సాతాను యొక్క "కొంచెము కాలము" "ఎప్పుడో" నిశ్చయంగా మాట్లాడ అవకాశం లేదు అని ప్రదర్శించాను. (3) చివరి విభజనలో "ఎప్పుడు" అనేది మనకు అనుగ్రహించిన పరిశుద్ధాత్మ సందేశానికి ప్రాథమికంగా సంబంధం లేనిదని చెప్పడానికి యిదంతా సిద్ధపాటే. అది "ఎందుకు?" లేక "ఎప్పుడు?" అనేది కాదు. 20:7–10లోని ప్రాముఖ్యమైన "ఏమి?" అనేది: *అపవాదియొక్క కట్టకడపటి గమ్యం లేక గతి ఏమి?*

## ప్రాముఖ్యమైన "ఏమి?" (20:7-10)

ఈ లేఖన భాగం సింబాలిక్ అనే సంగతిని మనస్సులో ఉంచుకొని, దాన్ని ఎక్కువ సన్నిహితంగా చూద్దాం.

### మోసగించడం

మా బావమరిది T. N. "Bud" Tibbles ప్రిసన్ మినిస్ట్రీలో ఫుల్‌టైమ్ ఉన్నాడు. దేశవ్యాప్తంగా చెరసాలలోనుండి విడిపింపబడిన సగం మంది తమ జీవిత అనుభవాలనుండి నేర్చుకొన్నట్టు ప్రదర్శింపరు సరిగదా, తిరిగి మరల చెరసాల పాలే ఔతారని నాకు చెప్పాడు. యోహాను దర్శనంలో, సాతాను వెయ్యి సంవత్సరాలు చెరసాలలో ఉన్నాడు, అయితే వాడు ఏమియు నేర్చుకోలేదు. తాను విడిచిపెట్టబడినతోడనే, తాను ఎక్కడ విడిచివెళ్ళాడో, అక్కడనుండే ప్రారంభించాడు: "వెయ్యి సంవత్సరములు గడిచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. ... మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును" (7, 8 వచనాలు).

"జనములు" "భూమి నలుదిశలయందుండువారుగా" వర్ణించబడ్డారు. దూరంతో పదజాలానికి సంబంధంలేదు[12] సార్వత్రికతతో సంబంధముంది. "నాలుగు" అనేది మానవజాతి యొక్క అంకె.[13] "భూమి నలుదిశలనుండి" అంటే, "లోకమంతటినుండి" అని సూచిస్తుంది.

ఈ జనములు "గోగు మాగోగు" అని గుర్తించబడ్డాయి (8బి వ.). "అర్మగెద్దోను"[14] యుద్ధమని మనుష్యులు అంటించిన చీటిచుట్టు ఈ వింతైన పేర్లు లోకుల పాండిత్యంలో భాగమయ్యాయ్ ఆ పేర్లు మన చెవులకు కీడును ముందుగా తెలిపేవిగా వినిపిస్తాయి, కాని విషయ పరిజ్ఞానముగల మొదటి శతాబ్దపు క్రైస్తవులకు అవి ఎరుకైనవిగానే ఉంటాయి. గోగు, మాగోగు అనే పేర్లు "యూదుల ఆలోచనలో లోతుగాను, నామాక్షరంగాను, మర్మముగాను చెక్కబడ్డాయి."[15] యాపెతు కుమారులలో మాగోగు ఒకడు (ఆదికాండము 10:2; 1 దినవృత్తాంతములు 1:5 కూడ చూడు). మాగోగు సంతతి ఒక జనాంగంగా ఎదిగి, "మాగోగు" అనే దేశంగా మారినట్టుంది (యెహెజ్కేలు 38:2; 39:6). యోవేలు కుమారుని పేరు "గోగు" (1 దినవృత్తాంతములు 5:4). మనకు తేటగా లేని కారణాల నిమిత్తం, ప్రవక్తయైన యెహెజ్కేలు ఇశ్రాయేలుకు[16] విరోధంగా వ్యూహములు తీరిన సేనలను మాగోగు అనియు, వారి ఏలికను "గోగు" అనియు గురుతులుగా పిలిచాడు (యెహెజ్కేలు 38:2).[17]

దైవ ప్రేరేపితము కాని అపోకలిప్టిక్ రచయితలు యెహెజ్కేలు యొక్క పదజాలాన్ని తీసికొని మెస్సీయా యొక్క శత్రువులను సూచించడానికి ఈ రెండు పేర్లను వాడుకొన్నారు. ప్రకటన 20:8లో ఈ సాధారణమైన అర్థంతో ఈ పేర్లు ఉపయోగించబడ్డాయి. అటు యోహాను దినాల్లో గాని, యిటు మన దినాల్లోగాని ఉన్న ప్రత్యేకమైన జనాలను అవి సూచించడంలేదు. "దేవుని ఎరుగనివారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని" ఎవరికైనా మరియు *అందరికిని* వారు సింబాలిక్‌గా ఉన్నారు (2 థెస్సలోనికయులకు 1:8). "వారు ఎవరైనా కావచ్చు అయినా ప్రత్యేకించి ఒక్కడు కాదు" అని Jim

McGuiggan అన్నాడు.[18] "గోగు యొక్క టోపీ ఎవనికి సరిపోతుందో (వాడు) ధరించవచ్చునని" G. B. Caird రాశాడు.[19]

తన సైన్యంలో చేర్చుకొనడానికి అపవాది ఎప్పుడైనా ఒకని కనుగొనగలడనేది ఈ లేఖన భాగం యొక్క పాఠమైయుంది. వాని ప్రభావమైన యిద్దరు స్నేహితులు – క్రూరమృగము, అబద్ధ ప్రవక్త – అనేవారు ఓడిపోయి ఉండవచ్చు, కాని అది వానిని నిరుత్సాహపరచలేదు. వాడు వెంటనే పోయి గోగు, మాగోగులను జతచేసికొన్నాడు.

యెహెజ్కేలు ప్రవచనాన్ని గూర్చి నీవు ఎరుగవలసిన యింకొక సంగతి: గోగు, మాగోగులమీద కుమ్మరింపబడిన దేవుని *ఉగ్రత* నొక్కిచెప్పబడింది. (ఉదాహరణకు, యెహెజ్కేలు 39:6 చూడు.) ఈ విధంగా, ప్రకటన 20లో, "గోగు," "మాగోగు" అనేవారు దేవుని శత్రువులుగా నిలిచియుండడం మాత్రమే కాదు, కాని త్వరలోనే *ఓడింపబడనున్న* దేవుని శత్రువులకు గురుతుగా నిలిచియున్నారు.

**తీర్మానించబడింది**

జనములను మోసగించడంలో సాతాను ఉద్దేశం "యుద్ధమునకు పోగు చేయడమే" (8సి వ.) ఇది మనం 16:14–16లోను, 19:19లోను[20] చదివిన యుద్ధమే – మేలు కీడులకు మధ్య చివరిగా తేల్చుకునే "యుద్ధమే."[21] (పేజీ 130 చూడు.)

8వ వచనం చివరిలో, సాతానుచే పోగుచేయబడిన సైన్యం "సంఖ్య" "లెక్కకు సముద్రపు ఇసుకవలె" ఉన్నట్టు చెప్పబడింది. (8డి వ.). ఆ లేఖన భాగం శిఖరాగ్రానికి చేరుతూ ఉండగా, సాధ్యమైనంత మహా గొప్ప సేనను మనం ఊహించవలసియుంది (9ఎ వ.). ఇది భౌగోళిక స్థలంకాదు,[22] గాని అది కేవలం సింబాలిజంలో భాగం మాత్రమే.

ఆ సైన్యం "పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడివేయగా" (9బి వ.). "శిబిరము," "పట్టణము" అనేవి రెండు వేరైన ప్రజలను సింబలైజ్ చేయవు, కాని ఒకే జనాన్ని: దేవుని ప్రజలను. "ప్రభువుయొక్క సంఘము అనే ఒకే జనము యొక్క రెండు వ్యత్యాసమైన స్థితులను ఆ రెండు పదాలు చెప్పుతున్నట్టు" Homer Hailey రాశాడు.[23] Henry Swete యిలా చెప్పాడు, "సార్వత్రిక సంఘమైయున్న ఒక శరీరము యొక్క రెండు స్థితులు 'సాతాను శిబిరము,' 'ప్రియమైన పట్టణము' అనేవి."[24] 12వ అధ్యాయంలో, "... ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలుగైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవారైన ఆమె సంతానములో శేషించినవారితో యుద్ధము చేయుటకై" బయలు వెడలిన సంగతి మనకు చెప్పబడింది (17 వ.) అంతమువరకు, యేసును వెంబడించేవారు సాతానుయొక్క శత్రుత్వానికిని, దేవుని ప్రేమకును కేంద్రమై ఉంటారు.

శిబిరము పట్టణానికి వేరుగా ఉంటుంది, కాని ప్రతి పదం సంఘాన్ని గూర్చి యొక సంగతిని చెప్పుతుంది. "శిబిరము" అనేది బాధ్యతను గూర్చి మాట్లాడుతుంది: ఈ పదం అరణ్య ప్రయాణాలతో (సంచారములతో) సంబంధం కలిగియుంది (హెబ్రీయులకు 13:11, 13లను చూడు). అన్య దేశములో మనము పరవాసులమని అది మనకు

గుర్తుచేస్తుంది (హెబ్రీయులకు 11:13).[25] "పట్టణము" అనేది *బహుమానాన్ని* గుప్తం చేస్తుంది: యూదులకు "ప్రియమైన పట్టణమంటే" భౌతికమైన యెరూషలేము; క్రైస్తవులకైతే, "సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకును, అనగా పరలోకపు యెరూషలేము ..." (హెబ్రీయులకు 12:22).[26] ఇక్కడ ప్రభువుతో క్రైస్తవులకు పాలుపంపు లున్నాయి.[27]

శిబిరము/పట్టణము సాతాను సేనలతో చుట్టబడి కబళింపబడుచున్నట్టుగా చిత్రించుకో. భూసంబంధమైన దృష్టిలో, దేవుని ప్రజలకు అడ్డుగా నిలిచినవి దాటనశక్యమైనట్టివిగా గోచరింపవచ్చు. నిరీక్షణ లేమి నీకు అవగాహన కాకుంటే తరువాత వచ్చేదాన్ని నీవు అభినందించలేవు. సాతాను కడసారి పోరును సాగించాడు (మహా సంగ్రామము "చివరిగా" సాగించాడు).

**ఓడింపబడ్డాడు**

అపవాది సేనలు అశక్తులను చేసే భీకరమైన దెబ్బ కొట్టడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, ఏమి జరిగింది? "పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను" (9సి వ.).[28]

కొన్ని ప్రాచీన ప్రతులలో, "పరలోకమందున్న దేవుని యొద్దనుండి" అని ఉంది[29] ఇది అసలైన పఠనం కాకపోయినా, యిది సరియైన భావాన్ని వ్యక్తపరచుతోంది. సొదొమ గొమొఱ్ఱాలమీద దేవుడు అగ్నిని కురిపించాడు (ఆదికాండము 19:24), నాదాబు, అబీహులను శిక్షించడానికి ఆయన అగ్నిని ఉపయోగించాడు (లేవీయులకు 10:1, 2). యెహెజ్కేలు యొక్క మాగోగుపైన అగ్నిని పంపుతానని ఆయన మాట యిచ్చాడు (యెహెజ్కేలు 39:6). అలాగే, ఒకనాడు ప్రతిదండన చేయడానికి "ప్రభువు అగ్నిజ్వాలలో ప్రత్యక్షమౌతారు" (2 థెస్సలొనీకయులకు 1:7, 8).

ప్రతి "యుద్ధ" చిత్రంలో అది జరిగినట్టుగానే, నిజంగా పోరాటమనేది జరుగనే లేదని గమనించు. "అది 'యుద్ధమేమి' కాదు కదూ? అని దేవుడు పలికాడు, అది జరిగిపోయింది. ఒక్క అగ్ని మంటతో దుష్టత్వపు లెక్కను పూర్తిగా ముగించాడు" అని Burton Coffman అన్నాడు.[30] "చెడుగును నశింపజేయడానికి ఆయన చిత్తగించినప్పుడు దేవుని శక్తి ఎంత మహత్కరమైనదంటే, యుద్ధం అనే రూపం కూడా కన్పించనక్కర ఉండదు."[31]

**శిక్ష విధింపబడ్డాడు**

స్వయంగా సాతానుకు ఏమి సంభవించింది? "వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు;[32] వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" (10 వ.). (పేజీ 131 చూడు.)

ప్రకటనయొక్క రూపచిత్రాల్లో, ఘటసర్పము మొదట "భూమి మీద పడద్రోయబడ్డాడు" (12:9), తరువాత "అగాధములో" పడద్రోయబడ్డాడు (20:3). చివరిగా, మన లేఖన భాగంలో, "అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడ్డాడు" (20:10).[33] "ఈ

విధంగా యింతకాలంగా మానవాళిని మోసగించి భయకంపితులను చేసిన ఆ గర్వపు ఆత్మయొక్క చరిత్ర అంతమౌతుంది"[34] – "మానవ చరిత్ర అనే దీర్ఘముగానున్న విపత్కరమైన లోయపై వాని స్వరూపము దాని అంధకారపు ఛాయను విరజిమ్ముతుంది."[35]

మనం 10వ వచనాన్ని విడిచిపోకముందు, నాల్గు విషయాలు చెప్పాలి:

(1) ఇప్పుడు అపవాది నరకంలో లేడు. కాలాంతమువరకు వాడు నరకములో పడవేయబడడు. రోము వంటి వాని స్నేహితులు – చరిత్ర గమనంలోనికి త్రోసివేయబడ్డారు – కాని ప్రభువు ప్రత్యక్షమయ్యేవరకు సాతాను యింకా ఉంటాడు.

(2) *శిక్షింపబడడానికి* అపవాది నరకంలోనికి త్రోయబడతాడు. అపవాది నరకానికి సూపర్‌వైజరని, అందులో ప్రవేశించేవారు బాధింపబడేలా వాడు చూస్తాడనే తప్పుడు అపార్థం ఒకటుంది. *Paradise Lost* అనే దానిలో John Milton – "నరకంలో సేవ చేసేకంటె నరకంలో ఏలుబడి చేయడం మేలని" సాతాను అన్నట్టు చిత్రించాడు.[36] Milton గొప్ప కవి [అనే మాట వాస్తవమేగాని] అయ్యుండవచ్చుగాని, అతడు దైవతత్వ శాస్త్రి కాడు. సాతాను నరకాన్ని కంట్రోల్ చేయడానికి వెళ్లడు. సాతాను యాతన పెట్టుటకు కాదు, కాని తీవ్రంగా హింసించబడుటకు వెళ్లతాడు.

(3) నరకం భయంకరంగా ఉంటుంది. ఈ లేఖన భాగంలో దాని రూపచిత్రం "అగ్నిగంధకములతో మండు గుండము" (10బి వ.). మరోచోట, అది "ఏడ్పును పండ్లు కొరుకుటయును" ఉండు "వెలుపటి చీకటి" (మత్తయి 22:13). అది "పురుగు చావని అగ్ని ఆరని చోటు" (మార్కు 9:48).[37] H. L. Ellison అన్నట్టు, వర్ణనలో సింబాలిజం ఉపయోగించబడిందనే వాస్తవం, "దాని అర్థాన్ని తొలిగించే హక్కును మనకు యివ్వదు. సింబాలిజం ఎప్పుడును సత్యమంతటికన్న తక్కువగానే వ్యక్తపరచుతుంది."[38] లేఖనాల్లో వినియోగింపబడిన చలిమిరిగొనిపోయే పదాలను మనం చదువుతుండగా, నరకం ఎంత భయంకరమైయ్యిందో వణికేలా మనం ఆలోచించాలి! వాడు బాధించేవాడు, బాధింపబడేవాడు.

(4) నరకం శాశ్వతమయ్యింది. నరకము రూపుమాపునదిగా కొందరు అర్థం చెప్ప ప్రయత్నించారు,[39] కాని అపవాదియు వాని గత స్నేహితులును "యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" అని లేఖనమంటుంది (10సి వ.).[40] "నిలుపుదల గాని అంతంగాని ఉండదని" Leon Morris అన్నాడు.[41]

ఈ విధంగా సాతాను అంతము చిత్రించబడింది. వాని పని అంతము, వాని ప్రభావంయొక్క అంతము, వాని శోధనల అంతము, మానవ జాతిని బాధించినవాని అంతము. "సాతానా, వీడ్కోలు – మరియు మంచి నివారణ!"

## ముగింపు

ప్రకటనలో అతి కష్టమైన ఒకదానిమీద మూడు పాఠాలను చూచాం. మాలో తక్కినవారివలె నీవు ఉంటే, ప్రకటన 20:1–10లోని భాగాలు యింకా స్పష్టంగా నీ మనస్సులో లేకపోవచ్చు. మరియు కొన్ని వివరాలు యింకా చక్కగానే ఉండవచ్చు.

సరిక్రొత్త లోచూపును, గ్రహింపును దేవుడు దయచేయునట్లు ప్రార్థించుతూ నీవు పఠించ గోరవచ్చు. అలా నీవు చేస్తుండగా, సందేశం వివరాలలో గాక, రూప చిత్రమంతటి మీద ఉందని నీవు ఎన్నడూ మరువకూడదు. 1నుండి 10 వచనాల సందేశాన్ని Pack ఈ మాటల్లో చెప్పాడు:

> బయటికి తేబడిన మహా గొప్ప కేంద్ర సత్యం ఏమంటే, ప్రభువుకు నమ్మకముగా ఉన్నవారు మరణానంతరం ఆయన మహిమను పంచుకుంటారు మరియు సాతానును వాని ఏజెంట్లును తప్పక కూలద్రోయబడతారని అభయమియ్యబడింది. ఈ మహా గొప్ప వాగ్దానం మన సొంతం చేసికొంటూ, ప్రభువు మనకు అభయమిచ్చే విజయమనే దృశ్యంలో నిరీక్షణ ఉంచి మనం జీవించగలం.[42]

తానును తనతో పాలివారును జరిగించే సర్కస్ మనిషితో – వారు సర్కస్ చేస్తుండగా క్రింద వల ఎందుకు కట్టబడిందో ఒక వ్యక్తి అడిగాడు. వారి మెడలు తెగిపోకుండా ఎత్తిపట్టడానికి అవి కట్టబడ్డాయని అతడు అంగీకరిస్తూ "వలయే లేకపోతే, పిరికితనం వచ్చి ఎక్కువగా పడిపోయే అవకాశం ఉంటుంది. వలయే లేకుంటే, మేము చేసే కొన్ని పనులు చేయ తెగించము"[43] అని బదులిచ్చాడు.

ప్రకటన 20:1:10లో దేవుని "సేఫ్టీ నెట్" వంటి అభయాలు యివ్వబడ్డాయి. వేరు విధంగా తానెన్నడే సాధించలేని క్రైస్తవుడు సాధించడానికి ఈ సేఫ్టీ నెట్ బలపరచుతుంది.

ఈ అభయాలు నీకొరకా? దేవుని వాగ్దానాలను నీవు క్లెయిమ్ చేయగలవా? దీన్ని మరొక విధంగా చెప్పనిమ్ము: నీవు దేవుని బిడ్డవా, ఆయన నమ్మకమైన బిడ్డవా? లేకుంటే, విధేయతతో కూడిన విశ్వాసంతో ఆయనయొద్దకు మరలుటకు యిదే సమయం![44]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి వేరే పేర్లు యిక్కడున్నాయి: "నాశనం చేయువాని నాశనం"; "సాతాను యొక్క హింస గీతము?"; "అపవాది గమ్యము వాని నాశనం"; "మరియు మంచి నివారణ!"

---

సూచనలు

[1]క్రీస్తు శత్రువులు ఒక క్రమములో పరిచయం చేయబడి మరియొక క్రమములో నిష్క్రమించడాన్ని గూర్చి మనం నేర్చుకున్న దాన్ని రివ్యూ చేయ గోరవచ్చు. ఈ పుస్తంకంలో ముందుగా కన్పించే "ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అనే పాఠంలో చూడు. [2]ఏమి సంభవించినా సరే అంతా దేవుని వశమైయుంది అని ప్రకటన ప్రకటిస్తుంది. ఈ సత్యం మనం అలక్ష్యంచేయకూడదని ప్రకటన మరోసారి అంది. [3]వచనం 3లో "must" అని తర్జుమా చేయబడిన గ్రీకుపదం *dei*, అది "నైతిక అవసరతను" సూచిస్తుంది. [4]Donald Guthrie, *The Relevance of John's Apocalypse* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 102-3. [5]Frank Pack, *Revelation*, Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 52. [6]ప్రకటనకు ఏ విధానం తీసికొన్నా యిది సత్యమైయుంటుంది. [7]13వ అధ్యాయంలో రెండు మృగాలనుగూర్చి మనం చదివేటప్పుడు,

"దేవత్వము," "పునరుత్థానము" మరియు ఆలాటివి సాతాను సొంత అనుకరణాలను గుర్తించాం. ప్రకటన పుస్తకం 4లో కన్పించే "తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో" మరియు "మహా మోసగాడు" అనే పాఠాలను రివ్యూ చేయి. [8]ఈ పుస్తకంలో ముందుగా కన్పించే "రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు" అనే పాఠంలో నోట్సుని చూడు. [9]12:12లోని "మాత్రమే" అనే మాట ఆది భాషలో కన్పించదు. (అది తర్జుమా దారులచే కలపబడింది.) 20:3తో సమాంతరం చేయడానికి నేను "మాత్రమే" అనే మాటను తొలిగించాను. [10]రోమా సామ్రాజ్యంపై క్రైస్తవ్యం జయము పొందిన తరువాత కూడ హింస లేస్తుంది అని సూచించడానికి "కొంచెము కాలము" వాడబడిందని ప్రెటరిస్టులు ఒప్పించబడ్డారు.

[11]రెండు వచనాలలోను ఈ ప్రయోగం గ్రీకులో ఎలా ఉందో ఇంగ్లీష్‌లోను ఆలాగే ఉంది. [12]ఉన్నతవాదులు (ఉద్రేకపరులు) సాధారణంగా ఈ దేశాలను U. S. బహు దూరంగా తీసికొనిపోయారు. [13]ప్రకటన పుస్తకం1లో "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో, "నాల్గు" అనే అంకె యొక్క సింబాలిక్ ప్రాముఖ్యతను చూడు. [14]"ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం" అనే పాఠంలో చూడు. [15]William Barclay, *The Revelation of John*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 194. [16]మాగోగు బైబిల్లో బయలుపరచబడని ఏదో ఒక సమయంలో ఇశ్రాయేలును ఎదిరించిందేమో. ఆ పేరు ఎందుకు ఎన్నుకొనబడియుండవచ్చునంటే, ఇశ్రాయేలీయులకు కొంత దూరంలో తెలియబడని వారుగా ఉండియుండవచ్చు. [17]యెహెజ్కేలు 38, 39లోని "గోగు," ఆంటియోకస్ ఎపిఫినాసును సూచించినట్లు చాలమంది వ్యాఖ్యానకర్తలు నమ్మారు. ఆంటియోకస్ ఎపిఫినాసు ద్వేషింపబడిన సిరియా రాజు. యూదుల దేవాలయపు పవిత్రతను చెడగొట్టాడు. అతని చర్యలు మెక్కబిల తిరుగుబాటుకును నిబంధనల మధ్య కాలంలో కొద్ది కాలం యూదులు స్వతంత్రులవ్వడానికి దోహదం చేశాయి. యెహెజ్కేలు మనస్సులో ప్రాచీన బబులోను ఉన్నట్టు కొందరు ఆలోచిస్తారు. [18]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 304. [19]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 256. [20]"ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం" ప్రకటన, పుస్తకం 4లో చూడు. "రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు" అనే యింతకు ముందు కన్పించే పాఠంలో 19:19 మీద కామెంట్స్ చూడు.

[21]"రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు" అనే పాఠంలో నోట్సు చూడు. మూడు వర్ణనలలో ఒకే యుద్ధమనడానికి ముందుగా యివ్వబడిన కారణాలతోపాటు, 19వ అధ్యాయంలో గోగు, మాగోగుకు సంబంధించి ఉపయోగింపబడిన యుద్ధ వర్ణనను చూడు. [22]"ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం" ప్రకటన, పుస్తకం 4లో కన్పించే పాఠాన్ని చూడు. [23]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 398. [24]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 269. [25]"శిబిరము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం క్రొత్త నిబంధనలో సైనిక శిబిరాన్ని సూచించినందున, క్రైస్తవులు పోరాడవలసిన ఆత్మసంబంధమైన యుద్ధాన్ని ఆ పదం సూచించవచ్చునని కొందరు అంటారు (ఎఫెసీయులకు 6:10–18). [26]గలతీయులకు 4:26 కూడా చూడు. [27]21, 22 అధ్యాయాలు చదివేటప్పుడు "పరలోకపు యెరూషలేమును" గూర్చి ఎక్కువగా నేర్చుకుంటాం. [28]20:8, 9లో చిత్రింపబడిన "యుద్ధమే" 16, 19 అధ్యాయాలలోని "యుద్ధమని" మరోసారి నొక్కి చెప్పడానికి, ఆర్ట్‌వర్క్ వేయుమని నేను Brian Wattsను అడిగాను. ఘటసర్పము శిబిరము ప్లస్ పరలోకంనుండి లయపరచు అగ్ని వివరాలు గియ్యబడ్డాయి. నేను ముందుగా చెప్పినట్టే ఈ విధానం గొప్ప ఆర్ట్‌కు అనుకూలం కాకపోవచ్చు గాని, మూడు లేఖన భాగాలు ఒకే "యుద్ధాన్ని" గూర్చి తెలుపుతుందనే భావనను కలిగిస్తుందని నేను నిరీక్షిస్తున్నా. [29]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis: Concordia Publishing House, 1976), 134. [30]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 478.

[31]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 233. [32]19:20 చూడు. [33]ఈ ప్రతి రెఫెరెన్సులో "to throw" అనే అర్థమిచ్చు గ్రీకు పదం ఉపయోగించబడింది. ఇది సింబాలిక్, కాని అభివృద్ధి రూపం ఆసక్తికరంగా ఉంది. [34]Franzmann, 134. [35]Owen L. Crouch, *Expository Preaching and Teaching*: *Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 362. [36]Book 1, line 262, quoted in

James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 99. *Paradise Lost* John Milton యొక్క శ్రేష్ఠమైన రచన (1608–74). [37]ఈ పుస్తకంలో ముందుగా కన్పించే "రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు" అనే పాఠంలో 19:20 మీద నోట్సు చూడు. "అగ్ని గంధకములతో మండు గుండము" అనే చర్చను కూడ చూడు. [38]H. L. Ellison, *1 Peter-Revelation*, Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 84-85. [39]సాతాను యొక్క గతిని గూర్చి "నాశనము చేయు," "నాశనము" అనే పదాలు ఉపయోగించాను. అయితే ఉనికి లేకుండపోవు అనే భావంతో కాదు. "నేను నిన్ను నాశనం చేయబోతున్నానని" ఒకడు మరియొకనితో అనవచ్చు కాని, వాని ఉనికినే లేకుండ చేస్తాననే ఉద్దేశంతో కాదు. వాని జీవితంలో ఒక విషయాన్ని లేక ప్రాణాన్నే తీస్తానని కావచ్చు. ఆలాగే, సాతాను అంతమొందించబడతాడు, వాని ప్రభావం నిలిచి పోతుంది, కాని తాను జీవించే ఉంటాడు – నరకంలో. [40]"యుగయుగములు" మరియు నరకము యొక్క నిత్యత్వపు స్వభావం కొరకు, Hailey, 398–99 చూడు.

[41]Morris, 233. [42]Pack, 55 [43]Adapted from Craig Brian Larson, ed., *Illustrations for Preaching and Teaching From Leadership Journal* (Grand Rapids, Mich.: Baker Books, 1993), 215. [44]ఈ పాఠాన్ని నీవు ప్రసంగంగా వాడితే, నీ శ్రోతలు ఎలా క్రైస్తవులు కావాలో, తప్పులో ఉన్న దేవుని పిల్లలు ఎలా ఆయన యొద్దకు తిరిగి రావాలో చెప్పు (మత్తయి 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:37, 38; అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. అసలు నరకం ఎవరికొరకు సిద్ధపరచబడింది?
2. దుష్టత్వం సంపూర్ణంగా ఎత్తి వేయబడాలంటే, సాతాను ఎత్తివేయబడడం ఎందుకు అవసరం?
3. "కొంచెము కాలము" సాతాను ఎందుకు విడిపింపబడాలని నీవు అనుకొంటు ఉన్నావు? (ఇతరుల అభిప్రాయమెంతో నీ అభిప్రాయం కూడ అంతే!)
4. "వెయ్యి సంవత్సరాలు" ప్రాథమికంగా ఒక భావన అయ్యున్నందున "కొంచెము కాలము" కూడ ఒక భావన అయ్యే అవకాశముంది, "అవును" అని నీవు అంటే, అది ఏ భావన అయ్యుంటుంది?
5. మన పాఠం ప్రకారం, "వెయ్యేండ్ల" చెరకాలంలో సాతాను ఏదైనా పాఠం నేర్చుకున్నాడా?
6. "గోగు, మాగోగు" అనే పేర్లకు బైబిలు పూర్వ చరిత్ర యిమ్ము. ప్రకటన 20లో అవి దేన్ని రెప్రెసెంట్ చేస్తున్నాయి?
7. 9వ వచనంలో ప్రస్తావించబడిన "శిబిరము"/"పట్టణము" ఏమి? ప్రభువు సంఘాన్ని గూర్చి అవి ఏమి?
8. "అర్మగెద్దోను యుద్ధము" అని పిలువబడేదాన్ని గూర్చి ముందుగా నేర్చుకున్నది రివ్యూ చేయి. ఈ "యుద్ధాన్ని" గూర్చిన రెండు గత వర్ణనలలో, నిజంగా పోరాటమేమైనా జరిగిందా? ఈ సందర్భంలో ఏమి జరిగింది?
9. తన సేన ఓడింపబడినమీదట సాతానుకు ఏమి జరిగింది? నరకంలో సూపర్ వైజర్‌గా వాడు పంపబడ్డాడా?
10. నరకం భయంకరంగా ఉండబోతుందా? అక్కడికి పోకుండా ఉండడమెలా?



**సాతాను, వాని సేనలు (20:8, 9 )**



సాతాను అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను
(20:10)